

తూకంలో మోసాలపై కేసు

జిల్లాలో వేబ్రిడ్జిలు తూకంలో మోసాలు బట్టబయలయ్యాయి. జిల్లా తూనికలు, కొలత శాఖ ఇన్స్పెక్టర్ తనిఖీలు చేశారు.



పీహెచ్సీకి ఎన్క్వాస్ గుర్తింపు

మండలంలోని కొదురుపాక పీహెచ్సీకి నేషనల్ అశ్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్క్వాస్) సర్టిఫికెట్ వచ్చింది.

గరిష్టం/కనిష్టం 37.0/27.0

వాతావరణం

ఆకాశం మేఘావృతమై ఉంటుంది. మధ్యాహ్నం ఎండవేడిమి పెరుగుతుంది. జిల్లాలో స్వల్పంగా వర్షం కురిసే అవకాశం ఉంది.

న్యూస్రీల్

బద్దిపోచమ్మకు బోనం మొక్కులు



బద్దిపోచమ్మ గుడి వద్ద భక్తులు

వేములవాడ: వేములవాడ రాజన్నను దర్శించుకున్న భక్తులు మంగళవారం వేకువజామునుంచే బద్దిపోచమ్మకు బోనం మొక్కులు చెల్లించుకునేందుకు బారులుతీరారు. క్యూలైన్లలో నెత్తిన బోనాలతో ఆలయంలోకి చేరుకుని అమ్మవారికి బోనం, కల్లుసాక, పట్నాల మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు.

సామల మేఘనకు స్టేట్ ఫస్ట్ ర్యాంకు



సిరిసిల్లటౌన్: సిరిసిల్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సామల పావని కూతురు ఇంటర్ ఫస్టియర్లో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. మేఘన హైదరాబాద్లోని ఓ ప్రైవేటు కళాశాలలో ఎంపీసీ ఫస్టియర్ చదువుతోంది. 470 మార్కులకు 467 మార్కులు సాధించింది.

జేపీఎస్లు ఏం పాపం చేశారు..?



కలెక్టరేట్ ఎదుట జేపీఎస్లతో ఆది శ్రీనివాస్

సిరిసిల్ల: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల (జేపీఎస్)ను రెగ్యులర్ చేయకుండా ప్రభుత్వం నాలుగేళ్లుగా వెట్టిచాకిరీ చేయించుకుంటోందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ అన్నారు. కలెక్టరేట్ ఎదుట జేపీఎస్లు మంగళవారం నిరసన దీక్ష చేపట్టారు. వీరికి కాంగ్రెస్ మద్దతు ప్రకటించింది. శిబిరం వద్దకు చేరుకున్న ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. అన్ని శాఖల ఉద్యోగులకు రెండేళ్ల ప్రొబేషనరీ పీరియడ్ ఉంటుందని, జేపీఎస్లను నాలుగేళ్లుగా ఎందుకు పర్మినెంట్ చేయడం లేదని ప్రశ్నించారు. పల్లెల్లో ప్రభుత్వ పథకాలను సక్సెస్ చేస్తూ జాతీయస్థాయిలో 30 శాతం అవార్డులు తెచ్చినందుకా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వం బేషజాలకు పోకుండా తక్షణమే జేపీఎస్లకు న్యాయం చేయాలన్నారు. కాంగ్రెస్ నాయకులు చీటి ఉమేశ్రావు, సంగీతం శ్రీనివాస్, రంగు వెంకటేశ్, కేతిరెడ్డి జగన్మోహన్రెడ్డి, సూర దేవరాజు, జేపీఎస్ నాయకులు గొల్లపల్లి ప్రవీణ్, శ్రీకాంత్, కె.జనార్దన్, ఎంబడి అనిల్, ఆజ్మీరా లింగామూర్తి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

'ఆరోగ్య మహిళ' పరిశీలన

సిరిసిల్లటౌన్: 'ఆరోగ్య మహిళ' శిబిరాన్ని డెప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ శ్రీరాములు మంగళవారం పరిశీలించారు. తంగళ్లపల్లి మండలం నేరెళ్ల పీహెచ్సీకి వెళ్లి నేరుగా పర్యవేక్షించారు. సిరిసిల్లలోని పీఎస్నగర్, వేములవాడ పీపీసీ, నేరెళ్ల పీహెచ్సీ, తంగళ్లపల్లి పీహెచ్సీల్లో మహిళలకు ఉచితంగా వైద్యరోగ్య పరీక్షలు నిర్వహించామన్నారు.

శాంతిభద్రతలు పరిరక్షించాలి



సిరిసిల్లక్రైం: శాంతిభ్రదతల పరిరక్షణలో ప్రతిఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఐజీపీ ఎస్.చంద్రశేఖర్రెడ్డి అన్నారు. రాజన్న జోన్ డీఐజీ రమేశ్నాయుడు, ఎస్పీ అఖిల్ మహాజన్తో కలసి జిల్లాలో నిర్మిస్తున్న జిల్లా పోలీస్ కార్యాలయాన్ని పరిశీలించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలోఅధికారులతో సమీక్షించారు. సైంటిఫిక్, టెక్నాలజీ ద్వారా కేసుల్లో ముందుకు వెళ్తూ కేసులు ఛేదించాలన్నారు. పోలీస్ అధికారులు చట్టపరిధిలో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయాలన్నారు. నిందితులకు శిక్ష పడేలా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలన్నారు. మహిళల రక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, దీనిలో షీటీం ప్రముఖ పాత్ర వహిస్తుందని వివరించారు. పోలీస్స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. కమ్యూనిటీ పోలీసింగ్పై దృష్టిసారించాలని ఆదేశించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై నిఘా ఉంచాలని, జిల్లాలో సమూలంగా నివారించాలని తెలిపారు.

అమ్మాయిలదే పైచేయి..!

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎప్పటిలాగే అమ్మాయిలే పైచేయి సాధించారు. అలాగే విద్యార్థులు గతంలో కంటే ఈ ఏడాది మెరుగైన ఫలితాలు సాధించారు. ఫస్టియర్లో 67శాతం ఉత్తీర్ణత, సెకండియర్లో 77శాతం సాధించి రాష్ట్రంలో 11వ స్థానంలో నిలిచారు. జిల్లాలో పది ప్రభుత్వ, మరో పది ప్రైవేటు, ఎయిడెడ్, ఆదర్శ, కేజీబీవీ, గురుకులం, ఒకేషనల్ జూనియర్ కళాశాలలు 30 కలిపి మొత్తంగా 50 కళాశాలలు ఇంటర్విద్య అందించాయి. ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి 7,863 విద్యార్థులు పరీక్షలు రాశారు. వీరిలో 4,951 మంది ఉత్తీర్ణత సాధించారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో అమ్మాయిల హవా కొనసాగింది. మొదటి సంవత్సరంలో బాలికలు 67శాతం, బాలురు 43 శాతం పాసయ్యారు. రెండో సంవత్సరంలో బాలికలు 77 శాతం, బాలురు 56 శాతం ఉత్తీర్ణత సాధించారు.

జిల్లాలో ఐదేళ్ల ఉత్తీర్ణత శాతం

విద్యాసంవత్సరం	ఫస్టియర్	సెకండియర్
2018- 2019	50	61
2019-2020	51	63
2020-2021	37	100
2021-2022	60	64
2022-2023	57	69



కోనరావుపేట మోడల్ కళాశాల టాపర్లను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ సాగర్

- పెరిగిన జిల్లా ఉత్తీర్ణత శాతం
- రాష్ట్రంలో 11వ స్థానం
- ఫస్టియర్లో 67 శాతం
- సెకండియర్లో 77శాతం పాస్

సిరిసిల్లఎడ్యుకేషన్: ఫస్టియర్ జనరల్ విభాగంలో 3,441 మంది పరీక్షలు రాయగా 1990 మంది విద్యార్థులు పాసయ్యారు. సెకండియర్ జనరల్ విభాగంలో 3,394 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవగా 2305 మంది ఉత్తీర్ణత సాధించారు. ఒకేషనల్ విభాగంలో ఫస్టియర్కు 500 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 273 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు.

వసతి కళాశాలల్లో..

కేజీబీవీల్లో ఫస్టియర్లో 74.1శాతం, సెకండియర్లో 82.1 శాతం ఉత్తీర్ణులయ్యారు. వీటిలో గంభీరావుపేట 96 శాతం ఉత్తీర్ణతతో ప్రథమ స్థానంలో నిలిచింది. వీర్నపల్లి కేజీబీవీ ఫలితాల్లో వెనుకబడింది. ఫస్టియర్ ఎంపీసీలో శరణ్య 470 మార్కులకు 463, సెకండియర్లో బైపీసీలో డి.అఖిల వెయ్యి మార్కులకు 964, సీఈసీలో పి.మౌనిక వెయ్యి మార్కులకు 942, నిఖిత 955 మార్కులు సాధించినట్లు అధికారులు ప్రకటించారు. జిల్లాలో నాలుగు గిరిజన విద్యాలయాలుండగా.. వీటిలో మానాలలో ఇదే సంవత్సరం విద్యార్థులు ఫస్టియర్ పరీక్షలు రాశారు. దీనిలో ప్రథమ సంవత్సరం ఎంపీసీలో 50 శాతం, బైపీసీలో 64 శాతం ఉత్తీర్ణత సాధించారు. గురుకులాల్లో తంగళ్లపల్లి 85.7 శాతం, వేములవాడ 83.25 ఉత్తీర్ణత సాధించాయి. మోడల్ స్కూల్ కళాశాలలో మండెపల్లిలో ఎంపీసీ ఫస్టియర్లో ఎస్.శ్రావ్య 447 (470), బైపీసీలో వి.దీక్షిత 984(1000), సీఈసీలో ఏ.భార్గవి 431(500), సెకండియర్ ఎంపీసీలో పి.వర్ష 947(1000), సీఈసీలో ఎస్.రాజేశ్వరీ 975(1000), బైపీసీలో ఎస్.హారిక 984 (1000) మార్కుల సాధించారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..

జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించినట్లు డీఐఈఓ మోహన్ తెలిపారు. కోనరావుపేట కళాశాలలో దువ్వ మనోరమ ఎంపీసీ సెకండియర్లో 971 మార్కులు, సిరిసిల్ల బాలుర జూనియర్ కళాశాల దశరథం ఎంపీసీలో 967 మార్కులు, సెస్ జూనియర్ సిరిసిల్ల కళాశాలలో ఆకుల వరలక్ష్మి 970, సెస్ బాలికల జూనియర్ కళాశాల సిరిసిల్లలో గడ్డం అను 965మార్కులు, సీఈసీలో సిరిసిల్ల బాలుర కళాశాలలో కావ్య 968 మార్కులు సాధించారు. ఫస్టియర్లో సిరిసిల్లలోని బాలికల, బాలుర కళాశాలలకు చెందిన ఎం నవ్య, సాయిరాం, సాయితేజ వరుసగా 451, 446, 446 మార్కులు సాధించారు. చందుర్తి కళాశాల విద్యార్థి ఎం.తిరుమలేశ్ బైపీసీలో 417 (440), వేములవాడ కళాశాల విద్యార్థిని గంగిపల్లి దివ్య సీఈసీలో 451(500) మార్కులు సాధించింది.

అమ్మనాన్నలప్రోత్సాహంతో..



మాది సాధారణ మధ్య తరగతి కుటుంబం. అమ్మ మమత టైలరింగ్ చేస్తుంది. నాన్న మల్లేశం వ్యవసాయం చేస్తారు. ఎనిమిదో తరగతి నుంచి ఇంటర్ వరకు కేజీబీవీలోనే విద్యనభ్యసించాను. టెన్త్లో 'ఏ' గ్రేడింగ్ వచ్చింది. ఎంపీసీలో 985 మార్కులు వచ్చాయి. అమ్మానాన్నల ప్రోత్సాహం.. అధ్యాపకుల బోధనతో ఈ ర్యాంకు వచ్చింది. బీటెక్ పూర్తి చేసి మంచి ఉద్యోగం సాధించాలనేది నా కల. త్వరలో ఎంట్రన్స్ ఉంది. అందులో మంచి ర్యాంకు తెచ్చుకుని టాప్ కళాశాలలో సీటు సాధించాలన్నదే లక్ష్యం.

– సంధ్య, కేజీబీవీ, మ[illegible]పల్లి

అమ్మను బాగా చూసుకోవాలి



మాది కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలం రత్నగిరిపల్లె. నేను ఆరో తరగతి వరకు ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో చదువుకున్న. ఏడో తరగతిలో కేజీబీవీలో చేరాను. బైపీసీలో 964 మార్కులు వచ్చాయి. నాకు బీఎస్సీ అగ్రికల్చర్ చేయడమంటే ఇష్టం. దీనికి సంబంధించిన ఎంట్రెన్స్ త్వరలో ఉంది. అందులో మంచి ర్యాంకు సాధిస్తానన్న నమ్మకం ఉంది. నాకు రెండేళ్ల వయసులో నాన్న చనిపోయాడు. అమ్మే అన్నితానై నన్ను చదివిస్తోంది. మంచి ఉద్యోగం సాధించి అమ్మను మంచిగా చూసుకోవాలన్న కోరిక.

– అఖిల, కేజీబీవీ, సిరిసిల్ల అర్బన్

సమ్మెపై తగ్గేదే లే!

- పట్టువీడని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు
- జేపీఎస్ల ఇళ్లకు నోటీసులు అంటించిన డీపీవో సిబ్బంది
- సా. 5గంటలతో ముగిసిన ప్రభుత్వ గడువు
- టెలీకాన్ఫరెన్స్లో మంత్రితో చర్చలు విఫలం
- న్యాయం జరిగేవరకు సమ్మె సాగుతుందని స్పష్టీకరణ



ఆందోళన చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

సాక్షి ప్రతినిధి, కరీంనగర్: తమ సర్వీసు రెగ్యులరైజ్ చేయాలంటూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మె మరింత ఉధృతమైంది. మంగళవారం సాయంత్రం 5 గంటల సమయానికి సమ్మె విరమించి సర్వీసులో చేరాలన్న ప్రభుత్వ ఆదేశాలను జూనియర్ పంచాయతీ సెక్రటరీ (జేపీఎస్)లు తిరస్కరించారు. తమ డిమాండ్లు నెరవేర్చే వరకు తాము సమ్మె వీడేది లేదని, ముందుకు సాగడమే తమ నిర్ణయమంటూ తేల్చి చెప్పారు. దీంతో సమ్మె తీవ్రతరం కానుంది. సర్వీసు క్రమబద్ధీకరణ కోసం సమ్మె చేపట్టిన జూనియర్ పంచాయతీ సెక్రటరీలను మంగళవారం సాయంత్రం 5 గంటల్లోపు విధుల్లో చేరాలని ఆశాఖ ముఖ్యకార్యదర్శి సందీప్కుమార్ సుల్తానియా సోమవారం ఆదేశించిన విషయం తెలిసిందే.

నోటీసులపై జేపీఎస్ల మండిపాటు

తమ డిమాండ్లు నెరవేర్చకుండా విధుల నుంచి తొలగిస్తామంటూ ఇళ్లకు నోటీసులు అంటించడంపై జేపీఎస్లు మండిపడుతున్నారు. ఇళ్లకునోటీసులు అంటించడం ద్వారా కుటుంబ సభ్యులను మభ్యపెట్టి, వారిని ఆందోళనకు గురిచేసే ఎత్తుగడగా అభివర్ణిస్తున్నారు. మంగళవారం మధ్యాహ్నం మంత్రి ఎర్రబెల్లి 32 జిల్లాకు ఒకరి చొప్పున జేపీఎస్లతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా చర్చలు జరిపారు. జేపీఎస్ల అంతా సమ్మె విరమించి విధుల్లో చేరాలని మంత్రి కోరగా.. తమకు లిఖితపూర్వక హామీకి పట్టుబట్టడంతో చర్చలు అసంపూర్తిగానే ముగిశాయి. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మొత్తం (పెద్దపల్లి: 208, జగిత్యాల: 306, కరీంనగర్: 226, సిరిసిల్ల: 198)938 మంది జేపీఎస్లు నాలుగేళ్లుగా పనిచేస్తున్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదురుగా శిబిరంలో సమ్మె చేస్తున్న జేపీఎస్లను బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, తెలంగాణ జనసమితి (టీజేఎస్) రాష్ట్ర అధ్యక్షులు కోదండరాం, బీజేపీ నేత, మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, జిల్లా అధ్యక్షులు గంగాడి క్రిష్ణారెడ్డి, కాంగ్రెస్ నేతలు కోమటిరెడ్డి పద్మాకర్రెడ్డి, నరేందర్రెడ్డిలు తదితర ప్రజాసంఘాల నేతలు శిబిరాన్ని పరామర్శించి మద్దతు తెలిపారు.

సమస్య ఏంటి?

జూనియర్ పంచాయతీ సెక్రటరీల రిక్రూట్మెంట్ నోటిఫికేషన్ టీఎస్పీఎస్సీ ద్వారా 2018 ఆగస్టు 31న జారీ చేసింది. పరీక్షల నిర్వహణ అనంతరం ఎంపికైన వారు 2019 ఏప్రిల్ 19న సర్వీసులో చేరారు. బేసిక్ సర్వీస్ కండిషన్స్లో మూడేళ్ల సర్వీసు తరువాత గ్రేడ్-4 పంచాయతీ సెక్రటరీగా గుర్తిస్తూ సర్వీసు రెగ్యులరైజ్ చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. ఇక్కడ కాంట్రాక్టు అనే పదం ఎక్కడా పేర్కొనలేదు, కేవలం ఇది ప్రభుత్వ ఉద్యోగమని, తొలి మూడేళ్ల కాలాన్ని ప్రొహిబిషన్ కాలంగా పరిగణిస్తామని వివరించింది. ప్రొహిబిషన్ కాలం ముగిసినా.. వారిని రెగ్యులరైజ్ చేయకుండా 2021, జూలై15న జీవో.26 జారీ చేశారు. ఈ జీవోలో 'అగ్రిమెంట్' అనే కొత్త పదం తీసుకువస్తూ.. ప్రొహిబిషన్ కాలాన్ని ఏడాదిపాటు పెంచారని జేపీఎస్లు ఆరోపిస్తున్నారు. అనంతరం నాలుగు సంవత్సరాల సర్వీసు పూర్తయిన తరువాత కూడా వీరికి సర్వీసు రెగ్యులర్ చేయలేదు. దీంతో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు గత ఏప్రిల్ 13న నోటీసులిలిచ్చి, 28 నుంచి సమ్మెలోకి దిగారు.

విధుల్లో చేరిన కొందరు?

ఈ నేపథ్యంలో కొందరు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వివిధ మండలాల పరిధిలో సమ్మె వీడి విధుల్లో చేరారని పంచాయతీ అధికారులు తెలిపారు. కరీంనగర్ జిల్లా చొప్పదండిలో నలుగురు, రామడుగులో ముగ్గురు, గంగాధరలో నలుగురు, మానకొండూరులో ఒకరు, హుజూరాబాద్, వీణవంకలో ఎవరూ చేరలేదు. జమ్మికుంటలో ఇద్దరు, సైదాపూర్లో ఒక్కరు.. ఇలా జిల్లావ్యాప్తంగా 57మంది విధుల్లో చేరినట్లు తెలిపారు. సిరిసిల్లలో తొమ్మిది మంది విధుల్లో చేరారని సమాచారం. జగిత్యాల, పెద్దపల్లి జిల్లాలో ఎవరూ విధుల్లో చేరలేదని, అందరూ సమ్మెలోనే కొనసాగుతున్నారు.

నోటీసులివ్వడం దారుణం



ప్రభుత్వం సమ్మెతో చర్చకు రాకుండా భయభ్రాంతులకు గురిచేసేలా ప్రవర్తిస్తోంది. తమను మంగళవారం సాయంత్రం 5 గంటల్లోపు విధుల్లో చేరకపోతే, శాశ్వతంగా తొలగిస్తామన్న ఆదేశాలను మా ఇళ్లకు అంటించడం ముమ్మాటికీ బెదిరించడమే. ఈ చర్య మా కుటుంబ సభ్యుల్లో ఆందోళన రెకెత్తించేలా ఉంది. కానీ, మేం ప్రభుత్వం ఎత్తుగడలకు మేం తలవంచం.

– మనోహర్రెడ్డి

మాట నిలబెట్టుకోవాలి



వాస్తవానికి మేమేం కొత్త కోరికలు కోరడం లేదు. మేము సర్వీసులో చేరే క్రమంలో ఇచ్చిన మాటనే నిలబెట్టుకోవాలని అడుగుతున్నాం. దీనిపై ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయం. కాంట్రాక్టు అన్న పదాన్ని కొత్తగా చేర్చి ప్రభుత్వం తాను ఇచ్చిన మాట నుంచి తప్పించుకునే యత్నం చేస్తోంది. నోటిఫికేషన్ సమయంలో పేర్కొన్న విధంగా మా అందరినీ క్రమబద్ధీకరించాల్సిందే.

– శ్రీనివాస్

మంత్రి కేటీఆర్ను కలిసిన దత్తత గ్రామస్తులు



మంత్రి కేటీఆర్ను రాజన్నపేటవాసులు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): గీతకార్మికుల కులదైవం ఎలమ్మ సిద్ధోగం వేడుకలకు హాజరుకావాలని మండలంలోని మంత్రి కేటీఆర్ దత్తత గ్రామమైన రాజన్నపేట గ్రామస్తులు మంగళవారం మంత్రిని ప్రగతిభవన్లో కలిసి ఆహ్వానించారు. ఎల్లమ్మగడతో వెళ్లగా మంత్రి ఎత్తుకున్నారు. అలాగే సింగారంలో నిర్వహించే దర్శవలీ ఉర్సు ఉత్సవాలకు రావాలని సామాజిక కార్యకర్త అజీజ్బాయి మంత్రికి ఆహ్వాన పత్రిక అందించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు ప్రగతిభవన్కు వెళ్లి పలు అభివృద్ధి పనులపై వినతిపత్రాలు సమర్పించారు. వాటిని పరిశీలించిన మంత్రి ఆయా శాఖల అధికారులకు నిధుల మంజూరుకు ఆదేశాలు జారీ చేశారు. మంత్రిని కలిసిన వారిలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్రావు, ఎంపీపీ పిల్లి రేణుక, సింగిల్విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సర్పంచ్ ముక్క శంకర్, నాయకులు శ్రీనివాస్, కొండ రమేశ్, కిషన్, నారాయణగౌడ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర



శోభాయాత్రలో దీక్షాపరులు

వేములవాడ: వేములవాడలో హనుమాన్ దీక్షా స్వాములు మంగళవారం శోభాయాత్ర నిర్వహించారు. పురవీధుల్లో రామనామ కీర్తనలు ఆలపించారు. శోభాయాత్ర నగరేశ్వర స్వామి వారి ఆలయానికి చేరుకుంది. దారిపొడవునా స్థానికులు మంగళహారతులతో స్వాగతం పలికారు. అనంతరం ఆంజనేయ స్వామికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సనుగుల సత్యం, మొట్టల మహేశ్, బోనాల శివ, కుమ్మరి చిన్న, పోతారం సాయి, వాసాల రాజు, గంగిశెట్టి మహేశ్, గోపి, రాపెల్లి శ్రీధర్, ఎడ్ల శీను, కూరగాయల శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రేమ్, హరీశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ లక్ష్యం పూర్తిచేయాలి

- ధాన్యం కొనుగోళ్లు వేగంగా చేపట్టాలి
- రైస్మిల్లర్లు సహకరించాలి
- కలెక్టర్ అనురాగ్ జయంతి



మాట్లాడుతున్న కలెక్టర్ అనురాగ్ జయంతి

సిరిసిల్ల: జిల్లాలోని రైస్ మిల్లర్లు గతేడాది రబీకి సంబంధించిన సీఎంఆర్ (కస్టమ్ మిల్లింగ్ రైస్) లక్ష్యాన్ని ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. కలెక్టరేట్లో మంగళవారం సీఎంఆర్పై సమీక్షించారు. 2021-22 రబీ సీజన్ సీఎంఆర్ ప్రాసెసింగ్, అప్పగింత లక్ష్యాన్ని ఎఫ్సీఐ నెల పొడిగించిందన్నారు. ప్రస్తుత యాసంగి సీజన్ ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎక్కడైనా ధాన్యం పెద్దఎత్తున నిల్వ ఉంటే రవాణా కాంట్రాక్టర్తో మాట్లాడాలని సూచించారు. ధాన్యం అన్లోడింగ్ వేగంగా జరిగేందుకు రైస్ మిల్లర్లు సహకరించాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఎస్వో ఎస్.జితేందర్ రెడ్డి, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ జితేంద్రప్రసాద్, తహసీల్దార్లు, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ సాగుపై సదస్సులు నిర్వహించాలి

సిరిసిల్లఅర్బన్: ఆయిల్ పామ్ పంటల సాగుపై రైతు వేదికల్లో అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. కలెక్టరేట్లో ఉద్యానవన, వ్యవసాయ అధికారులతో సమీక్షించారు. గతేడాది జిల్లావ్యాప్తంగా 292 మంది రైతులు 973 ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేశారని, ఈ ఏడాది ఐదు వేల ఎకరాల్లో సాగు లక్ష్యంగా ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లా ఉద్యానవన అధికారి జ్యోతి, వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, మండల వ్యవసాయ అధికారులు ఉన్నారు.

ఎరువుల కొరత లేకుండా చూడాలి

వానాకాలం పంటలకు ఎరువుల కొరత లేకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎరువుల స్టాక్, డిమాండ్పై సహకార, వ్యవసాయ, మార్క్ఫెడ్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో యూరియా, ఇతర ఎరువులు 42వేల టన్నులు ఉన్నట్లు తెలిపారు. డీలర్లు అవసరమైన స్టాక్ను తెప్పించుకోవాలన్నారు. జిల్లా సహకార అధికారి బుద్ధ నాయుడు, మార్క్ఫెడ్ డీఎం దివ్యభారతి ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సిరిసిల్లఎడ్యుకేషన్: జిల్లాలో అనుమతి ఉన్న జూనియర్ కళాశాలల నుంచి కార్పొరేట్ కళాశాలల స్కీం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కళాశాలలు ఐదేళ్ల అకాడమిక్ ప్రొఫైల్, ఈపాస్ వెబ్సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఎంపికైన కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు కింద రూ.35,000, పాకెట్ మనీ కింద రూ.3000 ఏటా మంజూరవుతాయన్నారు.

17న పాలీసెట్



మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ ఖీమ్యానాయక్

సిరిసిల్లఎడ్యుకేషన్: జిల్లాలో పాలీసెట్- 2023 నిర్వహణపై కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో 8 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, మొత్తం 1945 మంది పరీక్ష రాస్తారని తెలిపారు. పరీక్ష నిర్వహణకు అవసరమైన ఇన్విజిలేటర్లను సమకూర్చాలని డీఈవో, ఇంటర్ విద్యాధికారిని ఆదేశించారు. అన్ని కేంద్రాల్లో వైద్యశాఖ సిబ్బందిని నియమించాలని డీఎంహెచ్వోను, అన్ని కేంద్రాల్లో శానిటేషన్, నీటి వసతి కల్పించాలని సిరిసిల్ల మున్సిపల్ అధికారులను, నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయాలని సెస్ అధికారులను, అవసరమైనన్ని ప్రత్యేక బస్సు సర్వీసులు నడపాలని ఆర్టీసీ డిపో మేనేజర్ లను ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, పోలీస్ సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. సమావేశంలో పాలీసెట్ జిల్లా కో-ఆర్డినేటర్ బి.రాజగోపాల్, డీఈవో ఎ.రమేష్ కుమార్, డీఎంహెచ్వో డాక్టర్ ఎ.సుమన్ మోహన్ రావు, పరీక్షల నిర్వహణ అసిస్టెంట్ కమిషనర్ అజీమ్, సిరిసిల్ల, వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

రాజన్న హుండీ ఆదాయం రూ. 1.49 కోట్లు



హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న ఆలయ అధికారులు

వేములవాడ: వేములవాడ రాజన్నకు 23 రోజుల్లో రూ.1.49 కోట్లు ఆదాయం సమకూరినట్లు ఈవో కృష్ణప్రసాద్ తెలిపారు. మంగళవారం స్వామివారి ఓపెన్‌స్లాబ్‌లో కట్టుదిట్టమైన భద్రత మధ్య.. సీసీ కెమెరాల నిఘాలో హుండీ లెక్కింపు చేపట్టారు. 164 గ్రాముల బంగారం, 13 కిలోల 100 గ్రాముల వెండి సమకూరినట్లు ఈవో తెలిపారు. ఏఈవోలు శ్రీనివాస్, జయకుమారి, పర్యవేక్షకులు, అధికారులు, సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. ఎస్పీఎఫ్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

టీఎన్‌జీవో రాష్ట్ర అధ్యక్షుడికి సన్మానం



అభినందిస్తున్న జిల్లా టీఎన్‌జీవో నాయకులు

సిరిసిల్ల: తెలంగాణ నాన్ గెజిటెట్ ఆఫీసర్ల సంఘం (టీఎన్‌జీవో) రాష్ట్ర అధ్యక్షుడు మామిళ్ల రాజేందర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్‌ను టీఎన్‌జీవో జిల్లా ప్రతినిధులు మంగళవారం హైదరాబాద్‌లో సన్మానించారు. ఇటీవల ఎన్నికైన టీఎన్‌జీవో రాష్ట్ర నాయకులకు శాలువా, పూల మాలలతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఎల్సాని ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి గాజుల సుదర్శన్, ప్రతినిధులు శ్రీకాంత్, ప్రవీణ్, మహ్మద్ రియాజ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ధర్మ రక్షణకు హిందువులు పోరాడాలి



మాట్లాడుతున్న ప్రతాప రామకృష్ణ

చందుర్తి(వేములవాడ): ధర్మ రక్షణకు హిందువులు పోరాటం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ కోరారు. మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 14న ఎంపీ బండి సంజయ్ ఆధ్వర్యంలో చేపట్టిన హిందూ ఏక్తాయాత్రను విజయవంతం చేసేందుకు హిందువులు తరలిరావాలన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు పోంచెట్టి రాకేశ్, జిల్లా కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, నాయకులు చిలుముల హన్మయ్యచారీ, సిర్రం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగిలో అకాల వర్షం



రుద్రంగి కొనుగోలు కేంద్రంలో కురిసిన వర్షానికి తడిసిన ధాన్యం

చందుర్తి: రుద్రంగి మండల కేంద్రంలో కురిసిన అకాల వర్షానికి కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసిపోయింది. రోజు వర్షం కురవడంతో ధాన్యంలో తేమ శాతం తగ్గక ఉదయాన్న ఆరబోస్తూ, మధ్యాహ్నం వరకు కుప్ప పోస్తున్నామని రైతులు వాపోతున్నారు. వర్షం తగ్గుముఖం పట్టే అవకాశాలు కానరావడం లేదని, తేమ శాతాన్ని పరిగణనలోకి తీసుకోకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరుతున్నారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రభుత్వ విద్యార్థుల సత్తా

ప్రతిభ కనబర్చిన తంగళ్లపల్లి విద్యార్థులు

తంగళ్లపల్లి : మండలంలోని పలు గురుకులాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. బద్దెనపల్లి టీఎస్‌డబ్ల్యూఆర్‌ఎస్ గరల్స్ బైపీసీ సెకండియర్‌లో డి.మైత్రి 989, పి.సుస్మిత 986, వింధ్య 983, శ్రీచందన 979, అనూష 976, ఎంపీసీలో సుమన 977, అభినయశ్రీ 976, శాంభవి 972, హారిక 968, బైపీసీ ఫస్టియర్‌లో మాధురి 434, నందిని 422, అక్షిత 421, రచన 410, ఎంపీసీ ఫస్ట్ ఇయర్‌లో యమునా 464, శృతి 462, సంధ్య 462, స్పందన 458, అనిత 448 మార్కులు సాధించారు. రెసిడెన్షియల్ బాలికల గురుకులంలో ఎంపీసీ సెకండియర్‌లో జీ.అమూల్య 988, కృష్ణవేణి 987, అక్షిత 985, అమూల్య 984, రుచిత 984, ఉదయశ్రీ 982, బైపీసీలో కిన్ను 988, రక్షిత 988, నిఖిల 983, నక్షత్ర దీపిక 982, శృతి 982, అంకిత 981, ఎంపీసీ ఫస్టియర్‌లో సౌమ్య 464, అకాంక్ష 463, చేతన్య 463, కళ్యాణి 463, లహరి 462, హరిక 463, ఆనంద వర్షిణి 462, బైపీసీలో ప్రభావిత 436, దీక్షిత 431, సాత్విక 428, అనురుత 426, శ్రావణి 423, అక్షయ 422, చందన 422 మార్కులు సాధించారు. మోడల్ స్కూల్‌లో ఎంపీసీ సెకండియర్‌లో వర్ష 947, లక్ష్మీప్రసన్న 934, బైపీసీలో దీక్షిత 984, అక్షయ 977, సీఈసీలో రాజేశ్వరి 975, మేఘన 970, ఎంపీసీలో శ్రావ్య 447, భవాని 427, బైపీసీలో హారిక 422, శృతి 396, భార్గవి 431, శ్రీవాణి 421 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు. విద్యార్థులను ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు అభినందించారు.

కేజీబీవీలో విద్యార్థుల ప్రతిభ

వేములవాడరూరల్: వేములవాడ మండలంలోని మర్రిపల్లి కేజీబీవీ విద్యాలయంలో ఇంటర్ పరీక్షల్లో విద్యార్థులు తమ ప్రతిభతో మండలంలోనే అత్యధిక మార్కులు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ శకుంతల ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అధ్యాపక బృందం అభినందించారు.

ఎల్లారెడ్డిపేట గురుకులం విద్యార్థినుల ప్రతిభ



స్రవంతి



శకుంతల

ఎల్లారెడ్డిపేట: మండలంలోని దుమాల గిరిజన ఏకలవ్య గురుకులం విద్యార్థినులు సత్తాచాటారు. సెకండియర్‌లో కె.స్రవంతి బైపీసీలో వెయ్యి మార్కులకు 949, శకుంతల 947, కల్పన 947, ఎంపీసీలో పూజిత 926, ఎం.గంగ 912, సీఈసీలో అశ్విని 940, రాజేశ్వరి 928, ఫస్టియర్ బైపీసీలో అఖిల 409, వైష్ణవి 403, సీఈసీలో అక్షయ 384, కామేశ్వరి 358, ఎంపీసీలో సింధూజ 441, కవిత 420 మార్కులు సాధించారు.

మోడల్ స్కూల్ విద్యార్థుల హవా



అభిఘ్న

ఇల్లంతకుంట: మండలంలోని రహీంఖాన్‌పేట మోడల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఎంపీసీ ఫస్టియర్‌లో కేతావత్ తరుణ్ 458, సీఈసీలో సందవేణి సౌమ్య 425, ఎంఈసీలో బత్తిని ప్రియ 415, ద్వితీయ సంవత్సరం బైపీసీలో హన్మండ్ల అభిఘ్న 980, ఎంపీసీలో బిల్లవేని మౌనిక 979, సీఈసీలో కాసుపాక అక్షయ 978, ఎంఈసీలో సింగిరెడ్డి అభిరామ్ 849 మార్కులు సాధించారు. విద్యార్థులను ప్రిన్సిపాల్ మధుకర్ అభినందించారు.

కోనరావుపేటలో 94 శాతం ఉత్తీర్ణత

కోనరావుపేట: మండలకేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ సెకండియర్‌లో 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ సాగర్ తెలిపారు. ఎంపీసీలో అజ్మీరా శ్రీవెన్నెల 981 మార్కులు సాధించి జిల్లా స్థాయిలో ప్రథమ శ్రేణిలో నిలిచింది. పుట్ట కీర్తన 979, బైపీసీలో తైదల అస్మిత 959, ఉల్లెందుల భవాణి 958, సీఈసీలో శ్రీరాముల రాఘవి 904, గాజర్ల అక్షయ 903 మార్కులు సాధించారు. సీఈసీ ఫస్టియర్‌లో కొండ హర్షిత 473, ఎంపీసీలో ఏ.ప్రదీప 446, దాదె తేజస్విని 435, బైపీసీలో లోకుర్తి సౌమ్య 422 మార్కులు సాధించారు. ప్రభుత్వ కళాశాల విద్యార్థుల్లో ఎంపీసీలో మానుక రాకేశ్ 430, బైపీసీలో చిలుక వినయ్ 353, సీఈసీలో దాసరి పూజిత 358, హెచ్‌ఈసీలో దూస స్వప్న 346 మార్కులు సాధించారు. సెకండియర్‌లో దువ్వ మనోజ్ఞ ఎంపీసీలో 971, బైపీసీలో లోకుర్తి రాగిణి 948, సీఈసీలో షేక్ కరిష్మా 884 మార్కులు సాధించారు.

రుద్రంగిలో తగ్గిన ఉత్తీర్ణత



శైలజను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

చందుర్తి: రుద్రంగి కళాశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గింది. ఫస్టియర్‌లో 61.66 శాతం, సెకండియర్‌లో 82.02 శాతం సాధించారు. కళాశాల టాపర్‌గా ఎంపీసీ విద్యార్థిని బోదాసు శైలజ 942 మార్కులు సాధించింది. ఎర్రం వా సుశ్రీ 930 సాధించింది. శైలజను కళాశాల ప్రిన్స్‌పాల్ గంగయ్య అభినందించారు.



అజయ్



శివసాయి

ముస్తాబాద్: ఇంటర్మీడియోట్ ఫలితాలలో ప్రభుత్వ కళాశాలల విద్యార్థులు సత్తా చాటారు. మండలంలోని నామాపూర్ మోడల్ స్కూల్‌లో 98 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 95 మంది ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపల్ అరుణ్‌కుమార్ తెలిపారు. సెకండియర్‌లో వీరబత్తిని అన్వేష్ ఎంఈసీలో వెయ్యి మార్కులకు గాను 975, బైపీసీలో స్వప్న 952, ఎంపీసీలో పడిగె అజయ్ 951, ప్రథమ సంవత్సరంలో పాతూరి శ్రీనిధి ఎంపీసీలో 442, బైపీసీలో చింతల రిచా 396 మార్కులు సాధించారు. ఎస్సీ బాలుర గురుకులంలో ప్రథమ సంవత్సరం ఎంపీసీలో ఎల్.అజయ్ 464, శివసాయి 462, బైపీసీలో నరేశ్ 415 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ ఉదయ్‌కుమార్ తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ చక్రధర్ 923మార్కులు, దీక్షిత 916, బైపీసీలో తిరుమల 820, సౌమ్య 810 మార్కులు సాధించారని ప్రిన్సిపాల్ దేవయ్య తెలిపారు.

చందుర్తి మండల టాపర్‌గా దేశవేణి ప్రవీణ్



విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ కుమారస్వామి

చందుర్తి: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 98శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. ఎంపీసీలో దేశవేణి ప్రవీణ్ 964 మార్కులు, మల్యాల లావణ్య 957, బైపీసీలో గడిగొప్పుల మానస 929, దుమ్ము రిషిత 884, సీఈసీలో రొండి అరుణ 911, గడ్డం లత 784 మార్కులు సాధించారు. వీరిని కళాశాల ప్రిన్స్‌పాల్ మల్లేశం, అధ్యాపకులు అభినంధించారు.

వేములవాడ జూనియర్ కళాశాలలో..

వేములవాడఅర్బన్: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు సత్తాచాటినట్లు ప్రిన్సిపాల్ ప్రమోద కుమార్ తెలిపారు. ఎంపీసీ సెకండియర్‌లో సత్యనారాయణశాస్త్రి 871, బైపీసీలో మాదాసు రాజేశ్ 865, సానియాబేగం 947, చేపూరి విఘ్నేశ్ 913, హెచ్‌ఈసీలో శ్రీజ 873, మనీష 824, ఎంపీసీ ఫస్టియర్‌లో సామనపల్లి సుష్మ 408, లోలపు ఆశ్విత 401, సంగీత 400, బైపీసీలో కంసాని పూజిత 369, త్రిష 342, సీఈసీ సాయితేజ 442, దివ్య 451, శివకుమార్ 361 మార్కులు సాధించారు. గురుకుల మైనార్టీ కళాశాల విద్యార్థులు వృత్తివిద్యాకోర్సులో ప్రతిభ చాటారని ప్రిన్సిపాల్ కుమారస్వామి తెలిపారు.

కొదురుపాక పీహెచ్ సీకి ఎన్‌క్వాస్ గుర్తింపు



కొదురుపాక పీహెచ్‌సీ వైద్యసిబ్బంది

బోయినపల్లి(చొప్పదండి): మండలంలోని కొదురుపాక పీహెచ్‌సీకి నేషనల్ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ (ఎన్‌క్వాస్) సర్టిఫికెట్ వచ్చింది. ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖకు ధ్రువీకరణ పత్రం అందింది. ఇప్పటివరకు తంగళ్లపల్లి, వేములవాడ, పీఎస్‌నగర్, అర్బన్, కోనరావుపేట పీహెచ్‌సీలకు గుర్తింపు లభించిన విషయం తెల్సిందే. నేషనల్ హెల్త్ సిస్టం రిసోర్స్ సెంటర్ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలను చేరుకుంటే ఎన్‌క్వాస్ గుర్తింపు లభిస్తుంది. దీనికి మూడేళ్ల వ్యాలిడిటీ ఉంటుంది. కొదురుపాక పీహెచ్‌సీకి ఎన్‌క్వాస్ గుర్తింపు లభించడంపై కలెక్టర్ అనురాగ్‌జయంతి హర్షం వ్యక్తం చేశారు. పీహెచ్‌సీ వైద్యసిబ్బందిని అభినందించారు. మంత్రి కేటీఆర్ చొరవతో జిల్లాలోని పీహెచ్‌సీల్లో మౌలిక వసతులు పెరిగాయని, విలువైన వైద్య పరికరాలు అందుబాటులోకి వచ్చాయని ఓపీ, ఐపీ, సర్జికల్ ఇలా అన్ని విభాగాల్లో నాణ్యత పెరిగిందని, ఫిజియోథెరపీ సేవలు సైతం అందుబాటులోకి వచ్చాయన్నారు. ఎన్‌క్వాస్ గుర్తింపుపై వైద్యాధికారి రేణు ప్రియాంకతోపాటు, వైద్యసిబ్బంది ఆనందం వ్యక్తం చేశారు. ఆసుపత్రిలో ఓపీ వైద్య సేవలతో పాటు, ఇతరత్రా జబ్బులతో ఉన్న వారికి చక్కని వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు.

సహారా ఇండియా పరివార్ సీజ్

వేములవాడ: వేములవాడలోని సహారా ఇండియా పరివార్ సంస్థపై కేసు నమోదు చేసి సీజ్ చేశామని సీఐ వెంకటేశ్ తెలిపారు. ప్రజలు సహారా ఇండియాలోని మల్టీ క్రెడిట్ కో–ఆపరేటివ్ సొసైటీ స్కీమ్‌లో పెట్టుబడులు పెట్టొద్దని, రుణాలు తీసుకోవద్దని సూచించారు. డబ్బులు కట్టి, రుణాలు తీసుకుని తాము మోసపోయామని ఠాణాకు వస్తే తాము బాధ్యులంకాదని పేర్కొన్నారు.

తూకంలో మోసాలపై కేసు నమోదు

సాక్షి ఎఫెక్ట్..

సిరిసిల్ల: జిల్లాలో వేబ్రిడ్జిలు తూకంలో మోసాలు బట్టబయలయ్యాయి. ధాన్యం తూకంలో మోసాలు జరుగుతున్న తీరుపై 'సాక్షి' లో సోమవారం 'వేబ్రిడ్జిల మాయాజాలం' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా తూనికలు, కొలత శాఖ ఇన్స్‌పెక్టర్ రూపేశ్‌కుమార్ మంగళవారం జిల్లాలో తనిఖీలు నిర్వహించారు. తంగళ్లపల్లిలోని స్వాతి, సాయి వేబ్రిడ్జిలు, బాలాజీ ఇండస్ట్రీస్‌లో తనిఖీలు చేశారు. స్వాతి వేబ్రిడ్జి తూనికలు సరిగానే ఉండగా.. సాయి వేబ్రిడ్జి, బాలాజీ రైస్ మిల్లులో తేడాలు గుర్తించారు. ఆ రెండు వే బ్రిడ్జిల నిర్వాహకులు వాటి రిపేరు సందర్భంగా సరైన విధంగా మిషనరీని బిగించకపోవడంతో తప్పు జరిగినట్లు అధికారులు నిర్ధారించారు. ఈ మేరకు తూకంలో తేడాలున్న రెండు వేబ్రిడ్జిలపై కేసులు నమోదు చేసినట్లు రూపేశ్‌కుమార్ తెలిపారు. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వివరించారు. తనిఖీల్లో తూనికలు, కొలతల శాఖ సిబ్బంది పాల్గొన్నారు.



తంగళ్లపల్లి వేబ్రిడ్జిల్లో తనిఖీలు నిర్వహిస్తున్న తూనికలు, కొలతల శాఖ అధికారులు

సినీఫక్కీలో మోసం

- వృద్ధురాలి నుంచి రూ.11వేలు కాజేసిన ఆగంతకుడు

జగిత్యాలక్రైం: స్థానిక గొల్లపల్లి రోడ్డులో నివాసం ఉండే మల్లమ్మ స్థానిక అశోక్‌నగర్ ఎస్‌బీఐ నుంచి డబ్బులు డ్రా చేసుకునేందుకు మంగళవారం వచ్చింది. తన అకౌంట్ బ్యాలెన్స్ వివరాలు తెలపాలని కోరగా బ్యాంక్ సిబ్బంది రూ.12 వేలు ఉన్నట్లు తెలిపారు. తనకు ఎల్ఐసీ ద్వారా మరో రూ.50 వేలు వచ్చేవి ఉన్నాయని, బ్యాంక్ వారిని అడిగింది. ఆ సొమ్ముబ జమకాలేదని వారు చెప్పారు. అక్కడే ఉన్న ఓ అగంతకుడు ఈవివరాలన్నీ విన్నాడు. మల్లమ్మ తన ఖాతాలోని రూ.11 వేలు డ్రా చేసుకుని బయటకు రాగానే.. మున్సిపాలిటీ ఆఫీసుకు వస్తే ఎల్ఐసీ డబ్బులు కూడా ఇస్తానని అతడు వృద్ధురాలిని నమ్మించాడు. నమ్మిన ఆమె.. సమీపంలోని మున్సిపల్ కార్యాలయానికి వెళ్లింది. తనకు తొలుత రూ.11 వేలు ఇస్తే రూ.61 వేలు ఇప్పిస్తానని అగంతకుడు బదులిచ్చాడు. ఆ తర్వాత వృద్ధురాలి నుంచి రూ.11 వేలు తీసుకుని ఎటో వెళ్లిపోయాడు. ఎంతకూ తిరిగి రాకపోవడంతో వృద్ధురాలు మోసపోయానని తెలుసుకుని పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు సీసీ ఫుటేజీ ఆధారంగా విచారణ చేస్తున్నారు.

మత్తు కల్లు తాగించి..ఆభరణాలు దోచి..

ముస్తాబాద్(సిరిసిల్ల): 'అమ్మ బాగున్నావా.. ఆరోగ్యం మంచిగుందా..' అంటూ మాటలు కలిపిన ఇద్దరు మహిళలు భారీ మోసానికి పాల్పడ్డారు. బాధిత కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. మండలంలోని నామాపూర్‌కు చెందిన జంగిటి బాలవ్వ(70)కు మంగళవారం ఇద్దరు గుర్తు తెలియని మహిళలు కల్లు తాగించి దోపిడీకి పాల్పడ్డారు. బాలవ్వ ఇంట్లో ఒంటరిగా ఉండడాన్ని గమనించిన మహిళలు ఆమె వద్దకు వెళ్లారు. అమ్మ ఎలా ఉన్నావ్.. పాణం మంచిగుందా అంటూ మాటలు కలిపారు. బాలమ్మ కల్లు తాగుదాం అంటూ ఇంటి వెనుకకు తీసుకెళ్లారు. బాలవ్వకు మత్తు ఉన్న కల్లు తాగించి ఆమె మెడలో ఉన్న తులం పడిగెలు, అర తులం బంగారు గుండ్లు, చేతులకున్న వెండి కడియాలను తీసుకున్నారు. బాలవ్వను ఇంట్లో పడుకోబెట్టి, ఇంటికి తాళం వేసి ఆటోలో చీకోడు వైపునకు వెళ్లారని గ్రామస్తులు తెలిపారు. ఉపాధిహామీ పనులకు వెళ్లి వచ్చిన కుటుంబసభ్యులు ఇంటికి తాళం ఉండడాన్ని గమనించారు. తాళం తీసి మత్తులో ఉన్న బాలవ్వను లేపి విషయం తెలుసుకున్నారు. వృద్ధురాలి కుమారుడు మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



బాధితురాలు బాలవ్వ

ధాన్యం బస్తాలు ఎత్తుకెళ్లిన దొంగలు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): మండలంలోని బండలింగంపల్లి ఐకేపీ కొనుగోలు కేంద్రంలో తూకం వేసిన ధాన్యం బస్తాలను సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. దీంతో బాధిత రైతు మంగళవారం ఉదయం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు కొండా విఠల్‌రెడ్డి కథనం ప్రకారం.. తన పొలంలో పండిన ధాన్యాన్ని కేంద్రానికి తీసుకెళ్లి శనివారం తూకం వేయించాడు. 42 బస్తాలు అయ్యాయి. అయితే మిల్లుకు తరలించడంలో జాప్యమైంది. మంగళవారం వెళ్లి చూడగా.. 21బస్తాలు కనిపించలేదు. తూకం వేసిన సగం ధాన్యం బస్తాలను ఎత్తుకెళ్లడంతో రైతు ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. బాధిత రైతు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్ తెలిపారు.

కిలో గంజాయి పట్టివేత

- ఒకరి అరెస్ట్

సిరిసిల్లక్రైం: గంజాయి తరలిస్తున్న ఓ వ్యక్తిని సిరిసిల్ల టౌన్ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి కిలో గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఎల్లారెడ్డిపేట మండలం వెంకటాపూర్‌కు చెందిన పత్రి సతీశ్ అనే వ్యక్తి నాందేడ్‌లో గుర్తుతెలియని వ్యక్తి దగ్గర గంజాయి కొనుగోలు చేసి కామారెడ్డి మీదుగా జిల్లాకు తరలిస్తుండగా.. పోలీసులకు సమాచారం అందింది. సీఐ అనిల్ కుమార్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేయగా సతీశ్ పట్టుబడ్డాడు. గంజాయిని సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేసి జైలుకు తరలించామని పోలీసులు తెలిపారు.

హార్వెస్టర్ ఢీకొని వృద్ధుడి మృతి

గొల్లపల్లి(ధర్మపురి): వరికోత యంత్రం(హర్వెస్టర్) ఢీకొని చెందోళి గ్రామానికి చెందిన జక్కుల బుచ్చయ్య(60) మృతి చెందాడు. ఈ సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఎస్సై దత్తాద్రి కథనం ప్రకారం.. బుచ్చయ్య గ్రామ శివారులో గొర్రెలను మేతకు తీసుకుని వెళ్లాడు. అదే గ్రామానికి చెందిన వరికోత యంత్రం డ్రైవర్ బండారి శ్రీకాంత్ హర్వెస్టర్‌ను అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వెనుక ఉన్న బుచ్చయ్యను ఢీకొట్టాడు. తీవ్రగాయాలతో బుచ్చయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య ల చ్చవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో 'శ్రీచైతన్య' విజయఢంకా



విద్యార్థులను అభినందిస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థల యాజమాన్యం

కరీంనగర్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు విజయఢంకా మోగించారు. మంగళవారం కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విద్యాసంస్థల అధినేత ముద్దసాని రమేశ్‌రెడ్డి మాట్లాడారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో పి.బిందు 990, బైపీసీ విభాగంలో జి.రోషిణి 989, ఎంఈసీ విభాగంలో జి.ఈశ్వర్ తేజ 983, ప్రథమ సంవత్సరం ఎంపీసీలో కె.విశ్వహరితాజ్ 466, కె.స్నిగ్ధ 466, కె.అక్షయ 466, బైపీసీలో ఎం.సిరివెన్నెల 435, ఎంఈసీలో టి.హారిక 479, సీఈసీలో జె.ప్రశాంత్ 491 మార్కులు సాధించారని తెలిపారు. నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను ఉత్తర తెలంగాణ ప్రాంత విద్యార్థులకు అందించాలన్న లక్ష్యంతో శ్రీ చైతన్య విద్యాసంస్థలు నడుస్తున్నాయని అన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బాటలు వేస్తున్నామని పేర్కొన్నారు. ఏటా ఎంసెట్, నీట్, ఐఐటీ, జేఈఈ తదితర పోటీ పరీక్షల్లో ర్యాంకులు సాధిస్తున్నట్లు తెలిపారు. ఇంటర్‌లో అత్యున్నత ఫలితాలు సాధించిన విద్యార్థులను విద్యాసంస్థల అధినేత రమేశ్‌రెడ్డి, డైరెక్టర్ కర్ర నరేందర్ రెడ్డి, డీన్ జగన్మోహన్ రెడ్డి, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్, రాధాకృష్ణ, ఏజీఎం శ్రీనివాస్, అధ్యాపకులు అభినందించారు.

'ఎస్వీజేసీ' విజయకేతనం



విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్యం

కరీంనగర్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఎస్వీజేసీ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ద్వితీయ సంవత్సరం బైపీసీలో ఎంబడి శ్వేత 990, ఎంపీసీలో వంగల రిషిక 989, నాగుల లయ 988 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరం ఎంపీసీలో జుల హర్షిత 465, గడ్డం సాయిభువ 465, గుజార్ మనిదీక్షిత 465, కుమ్మరి సంస్కృతి 465, జె.సంతోష్ 465, కొయ్యడ అభిజ్ఞ 464, బి.దీక్షిత్ 464, బి.రాహుల్ 464, జి.గణేశ్ 464 మార్కులు, బైపీసీ విభాగంలో టి.శ్రీఅక్షిత్ 432, గుండా అక్షయ 430, ఎంఈసీలో మద్దూరి అక్షయ 477 మార్కులు సాధించారు. కళాశాల కరస్పాండెంట్ ఊట్కూరి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల కఠోర శ్రమకు, అధ్యాపకులు కృషికి ఈ ఫలితాలు నిదర్శనమన్నారు. జేఈఈ, నీట్, ఎంసెట్‌లలోనూ ఉత్తమ శిక్షణనిస్తున్నామని చెప్పారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను ఆయనతోపాటు ఎస్వీజేసీ బాలుర క్యాంపస్ ప్రిన్సిపాల్ మేడ వెంకటవరప్రసాద్, బాలికల క్యాంపస్ ప్రిన్సిపాల్ కాంతల రాంరెడ్డి, డెరెక్టర్లు సింహాచలం, హరికృష్ణ, వంగల సంతోష్ రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

'ఎస్ఆర్'కు స్టేట్ ఫస్ట్ ర్యాంకు

కరీంనగర్: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో ఎస్ఆర్ విద్యాసంస్థల విద్యార్థులు సత్తాచాటారు. ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విభాగంలో కె.పూజ 994 మార్కులతో స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఎ.తిరుమలేశ్ 990, ఎ.రాము 990, ఎస్.ప్రవీణ్‌కుమార్ 990, బైపీసీ విభాగంలో ఎస్.మణిమాల 990, జి.ఆర్యన్ 989, ఎస్.కీర్తి 988, ప్రథమ సంవత్సరం ఎంపీసీ విభాగంలో ఎస్.వైష్ణవి 467, ఎన్.హాసిని, ఎ.పల్లవి, ఎ.సువర్ణ, ఎం.శ్రావణిలు 466, సీహెచ్.ప్రణవి, పి.శ్రీజ, జి.సుప్రీత్, ఆర్.శ్రీనాథ, కె.ఓమేశ్వర్, బానోత్ జ్యోతిరాం, వి.నరేంద్ర శివ, కె.అభిరామ్, సీహెచ్.హరిత, ఎస్.భవాని, ఎన్.ప్రియాంక, బి.రచన, బి.నాగలక్ష్మి, డి.శ్రీజ, జి.శ్రీజ, వి.నందిని, ఎస్.జాస్మిత, ఎస్.మహితలకు 465, బైపీసీ విభాగంలో ఇందిర ప్రియదర్శిని, జి.శ్రీజలకు 434, ఎ.హన్సిక, బి.శిరీష 433, పి.వైష్ణవి, ఎస్.విష్ణుప్రియ, పి.లక్ష్మీప్రసన్న 432, జె.వేణుకుమార్, వి.హరిక 430 మార్కులు సాధించారని విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి తెలిపారు. ఆయనతోపాటు డైరెక్టర్లు సంతోష్‌రెడ్డి, మధుకర్ రెడ్డి, కరీంనగర్ జోనల్ ఇన్‌చార్జి వాసుదేవరెడ్డి, ప్రిన్సిపాళ్లు నాగార్జున్‌రెడ్డి, తిరుపతి, అశోక్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మారుతి, అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు.



విద్యార్థులను అభినందిస్తున్న విద్యాసంస్థల యాజమాన్యం